aglasem.com

FOR AP CLASS 10 PREPARATION

AP SSC Model Paper 2027 Telugu Second Language - Model Paper 2

EXAM	YEAR	TYPE	SUBJECT
AP Class 10	2027	Sample Paper	Telugu

BLUE PRINT & MODEL PAPERS OF SSC PUBLIC EXAMINATIONS FOR THE ACADEMIC YEAR 2026-27
BY THE DIRECTOR OF GOVERNMENT EXAMINATIONS (SSC BOARD), A.P.

09T

MODEL PAPER-II
TELUGU
SECOND LANGUAGE

సమయం : 3 గం. 15 ని॥ **గరిష్ఠ మార్కులు : 100**

సూచనలు :

1. *ప్రశ్నపత్రంలో నాలుగు విభాగాలు ఉంటాయి.*
2. *ప్రశ్న పత్రం చదువుకోవడానికి 15 ని.లు, జవాబులు రాయడానికి గం॥ 3.00 సమయం ఉంటుంది.*
3. *ప్రశ్నలన్నింటికీ సమాధానాలు సమాధాన పత్రంలోనే రాయాలి.*
4. *భాషాంశాలకు సంబంధించిన జవాబులను వరుసక్రమంలో ఒకేచోట రాయాలి.*

విభాగం - I (60 మార్కులు)

1. ఈ కింది పరిచిత పద్యాలలో ఒకదానిని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి. 5 మా.

ధర్మరాజు వేదవేదాంగాలు చదివి రాజసూయాది సత్క్రతువులు సాగించినవాడు. చతురంగబల సమన్వితుడు అయినా శాంతంగా తమ రాజ్యం తమకు లభిస్తే యుద్ధం అవసరంలేదు అంటున్నాడు. తాత–తండ్రులు నేర్పిన క్షాత్రధర్మాన్ని పాటించడం కోసమే అది కోరుతున్నాడు. ఇంతకూ నువ్వు యుద్ధం అంటున్నావే! యుద్ధం క్షాత్ర ధర్మం కాదంటావా; శత్రువులకు భయపడి పారిపోవడం వీరధర్మమా! అదేదో నువ్వు చెబితే వినాలని కుతూహల పడుతున్నాను. ప్రజలు ధర్మమార్గం తప్పకుండా చూడవలసిన ప్రభువు తాను ముందుగా ధర్మవర్తనుడు కావాలి. ధర్మవ్రతులనే న్యాయాధిపతులుగా నియోగించాలి. క్రూరులను దండించాలి. కౌరవులు చేయని పాపకార్యం లేదు.

ప్రశ్నలు :

అ) వేదవేదాంగాలు చదివింది ఎవరు ? 2మా

ఆ) ప్రభువు ఏవిధంగా ఉండాలి?

అ) ధర్మవర్తనుడు ఆ) అధర్మవర్తనుడు ఇ) బలహీనుడు ఈ) అసత్యవాది

ఇ) క్రూర కార్యాలు చేసేది ఎవరు ? ( )

అ) పాండవులు ఆ) కౌరవులు ఇ) సంజయుడు ఈ) ధర్మరాజు

ఈ) ధర్మవ్రతునలు ఈ క్రిందివిధంగా నియమించాలి ? ( )

అ) న్యాయాధిపతులుగా ఆ) రాజు

ఇ) మంత్రి ఈ) సేనాని

aglasem.com For more Question Papers, Sample Papers, Notes & Syllabus visit aglasem.com

2. ఈ కింది పరిచిత పద్యాన్ని చదవండి. అడిగిన ప్రశ్నలకు సమాధానములు రాయండి. 5 మా.

బ్రతుకవచ్చుగాక బహుబంధనములైన
వచ్చుగాక లేమి వచ్చుగాక
జీవధనములైన జెడుగాక పడుగాక
మాట దిరుగలేరు మానధనులు

ప్రశ్నలు :

అ) మాట తిరుగలేనివారు ఎవరు ?

ఆ) బంధనములు అనగా ఏమిటి ?

అ) కష్టాలు ఆ) వేములు ఇ) కలిములు ఈ) ఓర్పులు

ఇ) లేమి వ్యతిరేకపదం రాయండి.

అ) కలిమి ఆ) కలహం ఇ) కవిత్వం ఈ) కష్టం

ఈ) "ధనము" లఘువులు, గురువులు గుర్తించండి.

అ) UII ఆ) III ఇ) UUU ఈ) IUI

3. ఈ కింది పరిచిత గద్యం చదివి, అడిగిన ప్రశ్నలకు సమాధానములు రాయండి. 5 మా.

మిత్రుడు చెడుపనుల నుంచి దూరంచేస్తాడు. మంచిపనులను చేయడానికి ప్రోత్సహిస్తాడు. రహస్యాలను దాచిపెడతాడు. సద్గుణాలను పెంపొందిస్తాడు. ఆపదల్లో ఉన్నవాళ్ళను ఆదుకుంటాడు. ఒక్కమాటలో చెప్పాలంటే కష్టసుఖాల్లో తోడుంటాడు. ఇలాంటి ఉత్తమ లక్షణాలు కలిగినవాడే ఉత్తమ మిత్రుడు అని భావించాలి.

ప్రశ్నలు :

అ) "మంచి" అనే పదానికి వ్యతిరేక పదం రాయండి.

ఆ) 'మాట' అనే పదానికి బహువచన రూపం గుర్తించి రాయండి.

అ) మాటలు ఆ) మూటలు ఇ) మేటలు ఈ) మోటలు

ఇ) కష్టసుఖాలు – అనే పదం ఏ సమాసపదమో గుర్తించి రాయండి.

అ) ద్విగు ఆ) ద్వంద్వ ఇ) బహువ్రిహీ ఈ) షష్ఠీ

ఈ) 'చెప్పాలంటే' ఈ పదాన్ని విడదీసి రాయండి.

అ) చెప్పాల + అంటే ఆ) చెప్పా + అంటే

ఇ) చెప్పాలి + అంటే ఈ) చెప్పా + లింటే

4. ఈ కింది అపరిచిత గద్యాన్ని చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు గుర్తించి రాయండి. 5 మా.

వ్యాస మహర్షి సంస్కృత భాషలో మహాభారతాన్ని రచించాడు. మహాభారతములో మొత్తం 18 పర్వాలు ఉన్నాయి. తెలుగులో మహాభారతాన్ని కవిత్రయం అనువదించాడు. కవిత్రయంలో మొదటివాడు నన్నయ. రెండవవాడు తిక్కన. చివరివాడు ఎఱ్ఱన. తిక్కన మహాభారతంలోని 18 పర్వములను అనువదించాడు. మహాభారతం పంచవేదంగా కీర్తిపొందింది. నన్నయకు 'ఆదికవి' అనే బిరుదు కూడా ఉంది.

ప్రశ్నలు:

అ) తెలుగులో ఆదికవి ఎవరు ?

ఆ) వ్యాసుడు మహాభారతాలు ఏ భాషలో రాశాడు.

అ) హిందీ ఆ) సంస్కృతం ఇ) తెలుగు ఈ) ఉర్దూ

ఇ) పంచమవేదంగా కీర్తిపొందిన గ్రంథమేది ?

అ) మహాభారతం ఆ) రామాయణం

ఇ) భాగవతం ఈ) వేదాలు

ఈ)కవిత్రయంలో రెండవాడు ఎవరు ?

అ) నన్నయ ఆ) తిక్కన ఇ) ఎఱ్ఱన ఈ) మల్లన్న

5. ఈ కింది అపరిచిత పద్యాన్ని చదవండి. అడిగిన ప్రశ్నలకు సమాధానములు రాయండి. 5 మా.

తనకోపమె తన శత్రువు
తన శాంతమె తనకు రక్ష దయ చుట్టంబౌ
తన సంతోషమె స్వర్గము
తన దుఃఖమె నరకమంద్రు తథ్యము సుమతీ !

aglasem.com For more Question Papers, Sample Papers, Notes & Syllabus visit aglasem.com

ప్రశ్నలు :

అ) ఈ పద్యం ఏ శతకంలోనిది ?

ఆ) మానవుడిని రక్షించునది ఏది ?

అ) శాంతం ఆ) కోపం ఇ) నరకం ఈ) ఆకాశం

ఇ) మానవునికి శత్రువు ఏది ?

అ) శాంతం ఆ) కోపం ఇ) దేహం ఈ) సంతోషం

ఈ)నరకంతో సమానమైనది ఏది ?

అ) శాంతం ఆ) అహింస ఇ) దుఃఖము ఈ) దయ

6. ఈ క్రింది కవిపరిచయాన్ని చదవండి, అడిగిన ప్రశ్నలకు సమాధానాలు గుర్తించండి. 5 మా.

17వ శతాబ్దానికి చెందిన తరిగొండ వెంగమాంబ తిరుపతికి పశ్చిమాన 100కి.మీ దూరంలో ఉన్న తరిగొండ గ్రామవాసి. తరిగొండ వెంగమాంబ సనాతన సంప్రదాయ కుటుంబానికి చెందిన స్త్రీ అయినప్పటికీ సాంఘిక దురాచారాంపైన తిరుగుబాటు చేసింది. శ్రీవేంకటేశ్వరస్వామికి పరమభక్తురాలై జీవితమంతా స్వామి సన్నిధిలోనే గడిపింది. చెంచునాటకం, భక్తిగీతసుధాలహరి, శ్రీవేంకటేశ్వరమహత్యం, తరిగొండ నృసింహశతకం, రమాపరిణయం, భాగవతం (ద్విపద) మొదలయిన గ్రంథాలను రచించి స్వామికి అర్పించింది.

ప్రశ్నలు :

అ) తరిగొండ వెంగమాంబ ఎవరి భక్తురాలు ..... 2మా

ఆ) నృసింహ శతకం రచన చేసింది ఎవరు .....

ఇ) తరిగొండ వెంగమాంబ ఏ శతాబ్దికి చెందిన కవియిత్రి .....

ఈ) సంప్రదాయ కుటుంబానికి చెందిన కవియిత్రి ఎవరు .....

ఉ) తరిగొండ వెంగమాంబ ఏ స్వామికి తన గ్రంథాలు అర్పించింది. .....

7. ఈ క్రింది గద్యంలోని ఖాళీలను వాటి రచయిత పరిచయం ఆధారంగా పూరించండి. 5 మా.

ఆంధ్రసారస్వత పరిషత్తు రథసారథిగా అద్వితీయ సేవలందించిన దేవులపల్లి రామానుజరావు ..... పట్టణానికి సమీపానగల దేశాయిపేట గ్రామంలో జన్మించాడు. మద్రాసు విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉన్న నిజాం కళాశాల నుంచి 1939లో బి.ఎ.పట్టా పుచ్చుకొన్నాడు. ..... విశ్వవిద్యాలయం నుంచి న్యాయశాస్త్రంలో డిగ్రీ సంపాందించాడు. ఈయన పాత్రికేయుడుగా, పత్రికాసంపాదకుడుగా, ఆంధ్రసాహిత్య

అకాడమి ప్రథమకార్యదర్శిగా పనిచేశాడు. ఉన్నత విద్యనభ్యసించి కూడా ప్రభుత్వ ఉద్యోగాల జోలికి పోకుండా, ... శ్రద్ధ పెట్టకుండా పూర్తిగా సాహిత్య, సాంస్కృతిక కార్యకలాపాలలో మునిగిపోయాడు. పచ్చతోరణం సారస్వత నవనీతం, ఉపన్యాసతోరణం, తెనుగు సాహితి, వేగుచుక్కలు మొదలయిన ..... ఇరవై గ్రంథాలను రచించాడు. సాహితీరంగానికి, ... ఎంతో సేవచేశారు.

8. కింది పేరాను చదివి, ఇవ్వబడిన ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి. **5 మా.**

సుబ్బులక్ష్మి చిన్నవయసులోనే తన సంగీతాన్ని భక్తితత్వానికి అంకితంచేసింది. మీరా, తుకారం, సూరదాస్, కబీర్, తులసీరామ్ మొదలైన భక్తకవులు భజనగీతాలను ఆమె పాడేది. అంతేకాకుండా అండాళ్, కరైకాళ్, అవ్వయ్యార్ మొదలైన తమిళసాధకుల కృతులను కూడా పాడేది.

ఆదిశంకరుని రచనలలోని సంగీతం పట్ల ఆకర్షితురాలై విష్ణు సహస్రనామం వంటి మంత్రశ్లోకాలను పఠించేది. ప్రాతఃకాలాన వినే శ్రీవేంకటేశ్వర సుప్రభాతం గానం చేసింది. దక్షిణామూర్తి రూపంలో శివస్తోత్ర గానంతోనే ఆమె తన కచేరీని ప్రారంభించేది.

ప్రశ్నలు:

అ) సుబ్బులక్ష్మి చిన్నవయసులోనే తన సంగీతాన్ని ఏ తత్వానికి అంకితం చేసింది ?

ఆ) విష్ణుసహస్రనామం వంటి మంత్రశ్లోకాలను పఠించింది ఎవరు ?

అ) ఎమ్.ఎస్. సుబ్బులక్ష్మి ఆ) జానకీదేవి ఇ) సుశీల

ఇ) ప్రాతఃకాలం అనగా ఏమిటి ?

అ) తెల్లవారుజామున ఆ) మధ్యాహ్నం ఇ) రాత్రి

ఈ) కచేరాలు ఏకవచనం తెల్పండి.

అ) కచేరీ ఆ) కుచేరాలు ఇ) కురిచాలు

9. ఈ కింది పేరాను చదివి, ఇవ్వబడిన ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి. **5 మా.**

రామదాసు తానాషా అనుమతి లేకుండా ప్రభుత్వధనాన్ని ఆరులక్షలు ఖర్చుపెట్టాడు. దాని మూలంగా అతడు చెరసాలలో ఉండాల్సి వచ్చింది. రామదాసు చెరసాలలో ఉండగా బంధిఖానా వాళ్ళు ఎన్నో బాధలు పెట్టారు. ఆ బాధలను తట్టుకోలేక రామదాసు. రామునితో మొరపెట్టుకున్నాడు. రాముని అనుగ్రహంవల్ల ఆయనకు కొరడా దెబ్బల బాధ కూడా తెలిసేది కాదు. 12 సంవత్సరాలు గడిచాయి. రామదాసు ఇక లాభం లేదనుకుని ।।ననుబ్రోవమవని చెప్పవే సీతమ్మతల్లీ, ననుబ్రోవమని చెప్పవే" అని సీతమ్మను ప్రార్థించాడు. అప్పుడు సీతమ్మ కరుణించి, రామదాసు చెల్లించాల్సిన పైకాన్ని చెల్లించి, అతనికి చెర నుండి విముక్తి కలిగించమని రామునితో

aglasem.com For more Question Papers, Sample Papers, Notes & Syllabus visit aglasem.com

చెప్పినట్టుంది.

ప్రశ్నలు:

అ) రామదాసు తానాషా అనుమతిలేకుండా ప్రభుత్వధనాన్ని ఎంత ఖర్చుపెట్టాడు.

ఆ) రామదాసు బందిఖానాలో ఉండగా పడే బాధలు ఎవరితో మొరపెట్టుకున్నాడు. 1మా ( )

అ) రాముడు ఆ) కృష్ణుడు ఇ) అర్జునుడు

ఇ) చెరసాలు అనగా ఏమిటి ?

అ) జైలు ఆ) ఇల్లు ఇ) దేవాలయం

ఈ) "నన్ను బ్రోవమని చెప్పవే సీతమ్మతల్లీ, నన్ను బ్రోవమని చెప్పవే" అని అన్నది ఎవరు ?

అ) రామదాసు ఆ) నలుడు ఇ) కృష్ణుడు

విభాగం - II (20 మార్కులు)

సున్నితత్వం

అ) కింది ప్రశ్నలకు మూడు వాక్యాలలో సమాధానాలు రాయండి. 5 × 2 = 10 మా.

10. మాట తిరుగులేనివారు ఎవరు ? ఎందుకట్లా అంటారు,

11. 'తల్లి దైవంతో సమానం' దీన్ని మీరెలా సమర్థిస్తారు ?

12. కన్నన్ స్థానంలో నువ్వుంటే ఏం చేస్తావు ?

13. జానపదుల సంగీత సాధనాలు ఇతర సంగీత సాధనాల కంటే ఎందుకు భిన్నమైనవి ?

14. "జీవితం అశాశ్వతం. కాని కీర్తి ఉన్నదే అది శాశ్వతం" అంటే ఏమిటి ? దానిని "సంజయరాయబారం" పాఠ్యభాగం ఆధారంగా సమర్థించండి.

కింది ప్రశ్నలలో ఏదైనా ఒక ప్రశ్నకు ఐదు వాక్యాలు మించకుండా సమాధానం రాయండి. 2 × 5 = 10 మా.

15. 'అతిథి దేవోభవ' దీన్ని సమర్థిస్తూ వ్రాయండి.

(లేదా)

మీకు తెలిసిన ఒకదాత గురించి సొంతమాటల్లో రాయండి.

కింది ప్రశ్నలలో ఏదైనా ఒక ప్రశ్నకు ఐదు వాక్యాలు మించకుండా సమాధానం రాయండి. 2 × 5 = 10 మా.

16. రాతి బసవన్న ఎవరు ? అతని గురించి వ్రాయండి.

(లేదా)

కన్నకూతురితో సమానంగా జోసెఫ్‌కన్నన్‌ను చూడడానికి కారణం ఏమిటి ?

విభాగం - III (20 మార్కులు)

సృజనాత్మకత

అ) ఈ కింది ప్రశ్నల్లో ఏదైనా ఒక ప్రశ్నకు పదివాక్యములు మించకుండా సమాధానము రాయండి.

2 × 1 = 10 మా.

17. మాతృభాష ప్రయోజనాలను వివరిస్తూ మిత్రునికి లేఖ రాయండి.

(లేదా)

నగరంలో మొక్కల పెంపకం ఆవశ్యకతను గురించి పత్రికా సంపాదకునికి లేఖ రాయండి.

ఈ కింది ప్రశ్నల్లో ఏదైనా ఒక ప్రశ్నకు పదివాక్యములు మించకుండా సమాధానము రాయండి.

1 × 10 = 10 మా.

18. నదీజలాల సంరక్షణ – దీనిపై వ్యాసం రాయండి.

(లేదా)

'విద్యార్థులు – క్రమశిక్షణ' అనే విషయంపై వ్యాసం వ్రాయండి.

విభాగం-IV (15 మార్కులు)

I. ఈ క్రింది అడిగిన ప్రశ్నలకు అడిగిన విధంగా సరైన సమాధానాన్ని గుర్తించి రాయండి.

1 × 15 = 15 మా.

19. పనిలో <u>కౌశలం</u> చూపాలి. (గీతగీసిన పదం యొక్క అర్థాన్ని అర్థాన్ని ఇచ్చిన పదాలుతో గుర్తించి వ్రాయండి.)

( )

అ) నేర్పరితనం ఆ) కాపురం ఇ) కాసారం

20. గురువు పాఠం బోధించుచున్నాడు. (ఈ వాక్యం ఏ కాలానికి చెందినదో గుర్తించి వ్రాయండి.) ( )

అ) వర్తమానకాలం ఆ) భూతకాలం ఇ) భవిష్యత్‌కాలం

21. ఆహా! ఎంతబాగుందో! (ఈ వాక్యం ఏ అర్థాన్ని తెలిపే సామాన్యవాక్యామో గుర్తించి రాయండి) ( )

అ) ప్రశ్నార్థకవాక్యం ఆ) ఆశ్చర్యార్థక వాక్యం ఇ) సంయుక్తవాక్యం

22. సరస్సులో <u>పంకజం</u> వికసించాలి. (గీత గీసిన పదానికి సరిపోయే పర్యాయపదాన్ని గుర్తించి రాయండి)

అ) గులాబి ఆ) పద్మం ఇ) ముకురం ( )

23. ఆకాశం నిర్మలంగా ఉంది. (గీత గీసిన పదానికి వికృతిరూపం గుర్తించండి) ( )

అ) ఆఖాసం ఆ) ఆక్కశం ఇ) ఆకసం

24. రాముడు యుద్ధం చేశాడు. (గీత గీసిన పదానికి సరిపోయే భాషాభాగం గుర్తించి రాయండి) ( )

అ) నామవాచకం ఆ) క్రియ ఇ) విశేషణం

25. వారు నగరం వెళ్తున్నారు. (గీత గీసిన పదానికి ఏ పురుషబోధక వాక్యమో తెలపండి) ( )

అ) ప్రథమ ఆ) మధ్యమ ఇ) ఉత్తమ

26. వాల్మీకి రామాయణమును రచించాడు. (గీత గీసిన అక్షరం ఏ విభక్తి ప్రత్యయామో తెల్పండి) ( )

అ) ప్రథమ ఆ) ద్వితియా ఇ) తృతీయా

27. మానవులకు ఆకలిదప్పులు సహజం (గీత గీసిన పదం ఏ సమాసపదమో గుర్తించి రాయండి) ( )

అ) ద్వంద్వ సమాసం ఆ) ద్విగు సమాసం ఇ) బహువ్రిహీ

28. క్లేశాలు + అన్నీ (ఈ పదాలను కలిపిరాయండి) ( )

అ) క్లేశాలు + అన్నీ ఆ) క్లేశాలన్నీ ఇ) క్లేశంఅన్ని

29. ఉత్తములు పుణ్యకర్మలు చేస్తారు. (గీత గీసిన పదం వ్యతిరేకపదం రాయండి) ( )

అ) పాపకర్మలు ఆ) మంచికర్మలు ఇ) శ్రేష్ఠకర్మలు

30. రబ్బాని కలం కొన్నాడు (గీత గీసిన పదానికి బహువచనరూపం గుర్తించి రాయండి) ( )

అ) కలలు ఆ) కలాలు ఇ) కల

31. తిథ్యాది కాల నియమంలేక ఇంటికి భోజనానికి వచ్చేవాడు. (అనే వుత్పత్యర్థం గల పదాన్ని గుర్తించి రాయండి) ( )

అ) అతిథి ఆ) బంధువు ఇ) మిత్రుడు

32. మా పొలంలో బంగారం పండింది. (ఈ వాక్యం ఏ అలంకారానికి చెందిందో రాయండి) ( )

అ) అతిశయోక్తి ఆ) ఉపమ ఇ) వృత్యనుప్రాస

33. తియ్యని మామిడి గీతగీసిన పదానికి ఏ భాషాభాగమో గుర్తించి రాయండి) ( )

అ) విశేషం ఆ) సర్వనామం ఇ) నామవాచకం